**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 25.05.2018.**

# <u>మహానాడు సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు</u>

కానూరు సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాల నందు ది.27.05.2018 నుండి 29.05.2018 వరకు తెలుగు దేశం మహానాడు కార్యక్రమం జరుగనుంది. మూడు రోజులు పాటు జరిగే మహానాడు సందర్భంగా గౌ॥లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రులు, ఎమ్.ఎల్.ఎలు, ఎమ్.ఎల్.సిలు, ఎమ్.పి.లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో విచ్చేసే ఆస్కారం ఉంది.

మహానాడు సభను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు తావు లేకుండా ప్రణాళికాబద్దంగా పటిష్ఠమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తును ట్రాఫిక్ సెక్టారులుగా మరియు లా & ఆర్డర్ సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగింది. వీటితో పాటుగా బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్‌లను ఉపయోగించి ముఖ్యమైన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.

ముందస్తు భద్రతా ఏర్పాట్లలో భాగంగా విజయవాడ నగరంలో మరియు నగర సరిహద్దుల వద్ద చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ కెమెరాలు మరియు సీసీ కెమెరాలను ఉపయోగించి ఎప్పటికప్పుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుంది.

అలాగే పోలీస్ బందోబస్తులో పోలీస్ సిబ్బంది మరియు అధికారులతో పాటు సుమారు 500 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా బందోబస్తు విధుల్లో సహకరించేందుకు ముందుకు వచ్చారు.

ది.25.05.18న కానూరు, సిదార్ధ ఇంజనీరింగ్ కళాశాలలో బందోబస్తు నిమిత్తం హాజరైన పోలీస్ అధికారులకు నగర పోలీస్ కమీషనర్ గారు పలు సూచనలు అందించి దిశానిర్ధేశం చేయడం జరిగింది. బందోబస్తులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, నియమ నిబంధనలు పాటిస్తూ కర్తవ్య దీక్షతో విధులు నిర్వహించాలన్నారు. గతంలో నిర్వహించిన పలు బందోబస్తులను దృష్టిలో ఉంచుకొని సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. బందోబస్తు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ వారికి నిర్ధేశించిన ప్రదేశంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఆయా సెక్టార్లకు సంబంధించిన అధికారులు అందరూ సిబ్బంది విధులకు గైర్హాజరు కాకుండా పర్యవేక్షించాలన్నారు.

బందోబస్తు సమావేశంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐపిఎస్ గారు, లా & ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డి.సి.పి శ్రీ బ్రహ్మారెడ్డి గారు, ఎస్.పి.లు, అదనపు ఎస్.పి.లు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

--xx--